# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com


మంగళవారం, హైదరాబాద్ 06.05.2025

24 క్యారెట్లు 90,215.00 | కిలో వెండి 1,07,998.00 | 36 ℃ | సంపుటి:3 | సంచిక:185

www.vishalabharati.com


## 7న మాక్ డ్రిల్ నిర్వహించండి

- భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలి
- పాక్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్రం రాష్ట్రాలకు కీలక సూచనలు
- భారత్‌పై పాకిస్తాన్ ప్రతీకార దాడులకు పాల్పడవచ్చు
- కేంద్ర హోంమంత్రిత్వ శాఖ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అత్యవసర పరిస్థితుల్లో ప్రజల భద్రతను నిర్ధారించుకునేందుకు ఈ నెల 7న మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని, అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో చెప్పింది. శత్రువులు దాడి చేసిన సమయంలో విద్యార్థులు, యువకులు స్వీయ రక్షణతో పాటు ఎలా

..మిగతా 2 లో

## కోసినా సరే వచ్చిన ఆదాయానికి
# మించి ఖర్చు చేయలేను



- ప్రభుత్వం అంటే తాము ఒక్కరమే కాదు
- అందరు కలిస్తేనే ప్రభుత్వం
- మనం పాలకులం కాదు సేవకులం
- రాజకీయ కుట్రలో పావులుగా మారొద్దు
- సమరం తెలంగాణ ప్రజలపైనా?
- ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా.?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఒకటో తేదీనే జీతభత్యాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారు? అని ఆయన ప్రశ్నించారు. తనను కోసినా సరే వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.మీడి ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడా ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీ అని ఉద్యోగ సంఘాలను ఆయన ప్రశ్నించారు.

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కొన్ని రాజకీయ పార్టీలు తమపై ఆరోపసమరం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారని గత పాలకులపై మండిపడ్డారు. ప్రభుత్వం అంటే తాము ఒక్కరమే కాదన్న రేవంత్ రెడ్డి మనమంతా కలిస్తేనే ప్రభుత్వం అని అన్నారు. మనం పాలకులం కాదు సేవకులం అని రేవంత్ రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయని ఆవేదన

..మిగతా 2 లో



## ఇప్పుడే సమ్మెలు వద్దు

- ఆర్టీసీ సంఘాలకు మంత్రి పొన్నం సూచన
- సిబ్బంది సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారు
- సమస్యలు వినడానికి సీఎం కార్యాలయం తలుపులు తెరిచే ఉంటాయి
- కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ప్రభుత్వం ప్రాధాన్యం



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నదని, సమస్యలు తగ్గుతున్నాయని, ఇలాంటి దశలో సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సిబ్బంది సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని చెప్పారు. సమస్యలను

..మిగతా 2 లో



## సీఎంకి అందాల పోటీల మీదున్న శ్రద్ధ
# అన్నదాతల అవస్థల మీద లేదు

- ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు
- కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేసేవారులేరు
- తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన హరీశ్‌రావు .
- వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి

2 లో

## సీఎం ప్రజా సమస్యలను
# పట్టించుకోవడం లేదు

- మోదీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుంది
- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంప్రభుత్వం ప్రోత్సాహకాలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని ఆరోపణ
- బోధన్ రోహింగ్యాలకు అడ్డాగా మారింది
- పాకిస్తానీయులను వెంటనే పంపించి వేయాలి
- నరేంద్రమోదీ మనదేశానికి జగద్గురువు
- ఎంపీ ధర్మపురి అరవింద్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఒకే కంపెనీకి చెందిన డైరెక్టర్లలాంటి వారని విమర్శలు చేశారు. సోమవారం జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్‌లో పసుపు పరిశ్రమను ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా



అరవింద్ మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంప్రభుత్వం ప్రోత్సాహకాలు

..మిగతా 2 లో



## అసమర్థ పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నం

- రాష్ట్రంలో పది శాతం కమిషన్ ఇస్తున్న దయనీయ పరిస్థితి
- కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామన్న హామీకి మంగళం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపి ఈటల ధ్వజం

విశాలభారతి, స్టేట్ బ్యూరో;

రాష్ట్రంలో పది శాతం కమిషన్ ఇస్తే తప్ప బిల్లు చెల్లించలేని దయనీయ పరిస్థితి నెలకొందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.10 నుంచి రూ.20 లక్షల మధ్య పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ వాటిని చెల్లించలేదని అన్నారు. ఈ హామీకి పూర్తిగా మాట తప్పారని విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కాంట్రాక్టర్లు మంత్రులను పట్టుకుని పది శాతం కమిషన్ ఇస్తున్నారని, అయినా వారు తమ బిల్లులు పొందలేక గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ, ఆర్టీసీ ఉద్యోగులు దాచుకున్న తమ డబ్బులు తీసుకోలేని స్థితిలో ఉన్నారని, రుణాలు పొందలేని పరిస్థితి

..మిగతా 3 లో



## ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీ బిడ్డలు తీవ్ర ఇబ్బందులు

- ఆదివాసీ ప్రాంతాల్లో శాంతియుత వాతవరణం నెలకొల్పాలి
- ధర్మారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన
- రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

2 లో

## కవ్విస్తే ప్రపంచపటంలో
# పాకిస్థాన్ ఉండదు

- సరైన సమయంలో ఆ దేశానికి తగిన బుద్ధి చేపుతాం
- అనేక రాష్ట్రాలు పాకిస్థానీయులను తిరిగి పంపిస్తున్నాయని వస్తున్నా
- మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

విశాలభారతి, స్టేట్ బ్యూటీ

పహల్గాం ఉగ్రదాడి తర్వాత తరచూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న పాకిస్థాన్కు మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. భారత్కు వ్యతిరేకంగా సరిహద్దుల్లో ఇలానే సమస్యలను సృష్టిస్తే, ప్రపంచ పటం నుంచి పాకిస్థాన్ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని పోషిస్తున్నందుకు పాక్‌పై భారత ప్రభుత్వం ఇప్పటికే అనేక దౌత్యపరమైన చర్యలు



..మిగతా 2 లో



రానున్న ఐదురోజులు

# తేలికపాటి వర్షాలు

- మూడురోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో వర్షాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. రాబోయే మూడురోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్,

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
06.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# 7న మాక్ డ్రిల్ నిర్వహించండి

తరువాయి భాగం

ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని సూచించింది. పాక్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్రం రాష్ట్రాలకు కీలక సూచనలు చేసింది. భారత్‌పై పాకిస్తాన్ ప్రతీకార దాడులకు పాల్పడొచ్చని అంచనాలున్నాయి. ఈ క్రమంలో హోంమంత్రిత్వశాఖ ముందస్తుగా రాష్ట్రాలను సిద్ధం చేస్తున్నది. దాడి జరిగితే వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై సన్నద్ధత కార్యక్రమాలు చేపట్టాలని, ఎయిర్ రైడ్ హెచ్చరిక సైరెన్ల పనితీరును పరీక్షించాలని, అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. అయితే, పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌ను ముప్పేట దెబ్బకొడుతున్నది. ఇప్పటికే సరిహద్దుల్లో కవ్వింపులకు పాల్పడుతున్నది. అదే సమయంలో క్షిపణి పరీక్షలు చేస్తున్నది. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు ఈ కేంద్రం ఈ సూచనలు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఆయా రాష్ట్రాలను అప్రమత్తంగా ఉండాలని చెప్పిన కేంద్రం.. తాజాగా ఉద్రిక్తతల నేపథ్యంలో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని చెప్పింది. ఈ మాక్ డ్రిల్‌లో ఏదైనా దాడి జరిగితే తమను తాము ఎలా రక్షించుకోవాలో సాధారణ పౌరులు, విద్యార్థులు మొదలైన వారికి శిక్షణ ఇస్తారు.

# ఇప్పుడే సమ్మెలు వద్దు

తరువాయి భాగం

ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని, వినడానికి సీఎం, తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఆర్టీసీ సంఘాల నేతలు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ సమస్యలపై, ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా నేడు, రేపు ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పవచ్చని, తాను ఎప్పుడూ అందుబాటులోనే ఉంటానన్నారు. ఆర్టీసీ సమస్యలు వినడానికి ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెప్పారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం.. ఈ మూడింటికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్న. మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి, వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటా. ఆర్టీసీకి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాం. ఒక్కటైన ఇబ్బంది పెట్టామా. ఆర్టీసీ సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి అన్నారు.ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 పే స్కేల్ 21 శాతం ఇచ్చామని గుర్తుచేశారు. దీని వల్ల సంవత్సరానికి రూ.412 కోట్లు భారం పడుతుంది. పీఎఫ్ ఆర్గనైజేషన్‌లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించాం. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ 2024 జనవరి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. మంత్రితో భేటీ అయినవారిలో ఆర్టీసీ జేఏసి చైర్మన్, టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామ రెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్, ఎస్‌టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరి కృష్ణ, పలువురు ఆర్టీసీ సంఘాల నేతలు ఉన్నారు.

# కవ్విస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదు

తరువాయి భాగం

తీసుకుందని చెప్పారు. సరైన సమయంలో ఆ దేశానికి తగిన బుద్ధి చెబుతామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అయితే ప్రతిపక్ష కాంగ్రెస్ ఈ చర్యలకు మద్దతు ప్రకటించినా, కొందరు నేతలు మాత్రం అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నట్లు మండిపడ్డారు. అనేక రాష్ట్రాలు పాకిస్థానీయులను తిరిగి పంపిస్తున్నాయని, కానీ హిమాచల్ ప్రదేశ్లో మాత్రం ఈ విషయంలో అలసత్వం వహిస్తున్నట్లు ఆరోపించారు.




# గర్భిణికి వైద్యం చేసిన నర్సు.. కవలలు మృతి

- వైద్యురాలితో వాట్సాప్ వీడియో కాల్ లో వైద్యం చేసిన నర్సులు
- వైద్యుల నిర్లక్ష్యమే కవలల మృతికి కారణం
- ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యులు, బంధువులు నిరసన
- ఇబ్రహీంపట్నం విజయలక్ష్మి హాస్పిటల్ లో ఘటన

ఇబ్రహీంపట్నం, విశాల భారతి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం విజయలక్ష్మి హాస్పిటల్ లో దారుణం చోటుచేసుకుంది. వైద్యం వికటించి కవల పిల్లలు మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే కవలలు మృతి చెందినట్లు బంధువుల ఆరోపిస్తూ హాస్పిటల్ ఎదుట బైఠాయించారు. కుటుంబసభ్యులు , బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కీర్తి 5 నెలల గర్భిణి , ప్రతి నెల ఈ ఆసుపత్రిలోనే వైద్యం తీసుకుంటుంది. గర్భిణికి ఆదివారం తీవ్ర కడుపునొప్పి వస్తుండగా ఉదయం 5 గంటలకు హాస్పిటల్ కి తీసుకొచ్చారు. కీర్తి కుటుంబ సభ్యులు ఆసుపత్రి వైద్యురాలు డా. అనుష రెడ్డి కి గర్భిణీ పరిస్థితిని ఫోన్ లో వివరించారు. పది నిమిషాల్లో వస్తున్నానని చెప్పి 11 గంటలకు వచ్చారు. కానీ అప్పటికే గర్భిణికి హాస్పటల్ నర్సులు వైద్యం మొదలు పెట్టారు. డాక్టర్ వాట్సాప్ వీడియో కాల్ ద్వారా ఆ గర్భిణికి వైద్యం అందిస్తుండగా తీవ్ర రక్తస్రావం జరిగి కవలలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ అనుష రెడ్డి హుటాహుటిన ఆసుపత్రికి వచ్చి గర్భిణీ కావాల్సిన వైద్యం అందించారు. కానీ అప్పటికే కవలలు మృతి చెందారు. కవలలు మృతి తర్వాత ఆసుపత్రిలో రూ. 30వేలు ఫీజు చెల్లించాలని వైద్యురాలు కుటుంబ సభ్యులకు చెప్పింది. వైద్యుల నిర్లక్షం వల్ల మృతి చెందారనీ కుటుంబ సభ్యులు , బంధువులు ఆసుపత్రి ఎదుట బైఠాయించారు. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్. వెంకటేశ్వర్ రావు ఆసుపత్రిలో జరిగిన విషయంపై ఆరా తీశారు. వైద్యుల నిర్లక్షం వల్లే కవలలు మృతి చెందారని నిర్ధారణకు వచ్చారు. అనంతరం ఆసుపత్రిని సీజ్ చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

**ఈ ఆసుపత్రికి ఇలాంటి ఘటనలు కొత్తేం కాదు...**

ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రికి ఇలాంటి ఘటనలు కొత్తవి కాదని స్థానికులు తెలిపారు. గతంలో మూడు సార్లు ఇలాగే జరిగిందని , ఓ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఫెయిల్ అయ్యిందని ఆ కుటుంబ సభ్యులు వచ్చి హాస్పిటల్ ఎదుట నిరసన తెలిపారని చెప్పారు. ఉన్నత స్థాయి అధికారులు ప్రైవేట్ ఆస్పత్రులను ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. సరైనపత్రాలు, ఆస్పత్రికి సంబంధించిన పూర్తివివరాలు తనిఖీ బృందాలకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్థానికులు కోరారు. ఆస్పత్రులలో నాణ్యత, రోగులకు కల్పించాల్సిన పూర్తిస్థాయి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు తాత్కాలికంగా చర్యలు కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సీఎం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో లేదు

తరువాయి భాగం : అందజేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు ఇస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. దేశంలోనే నిజామాబాద్ ప్రాంతంలో ప్రగతిశీల రైతులు ఉన్నారని అన్నారు. ప్రతి పంటపై అవగాహన కలిగి ఉన్నారని చెప్పారు. కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఏర్పడే పరిశ్రమలకు ఇందూరు ప్రాంతం ఎంతో అనుకూలమని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు లక్ష కోట్ల నిధులు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణలో ఉన్న పాకిస్తానీయులను వెంటనే పంపించి వేయాలని ప్రభుత్వాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు.బోధన్ రోహింగ్యాలకు అడ్డాగా మారిందని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనదేశానికి జగద్గురువు అని అభివర్ణించారు. వచ్చే 2029 ఎన్నికల్లో ఇందూరు సెగ్మెంట్‌లో బీజేపీకి 70 శాతం ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఏనాడైనా ముస్లింలు బీజేపీకి ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు. హిందూ ప్రాణాలకు లెక్కేలేదని చెప్పారు. తెలంగాణలో పాకిస్తానీయులు ఒక్కరూ కూడా ఉండవద్దని అన్నారు. హిందూ రాష్ట్ర స్థాపనకు ఇందూరు నుంచే పునాది పడుతోందని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

# కోసినా సరే వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేను



తరువాయి భాగం

వ్యక్తం చేశారు.ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా? అని ప్రశ్నించారు. సమస్య ఉంటే చర్చించుకుందామని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. "మీరందరూ (ఉద్యోగ సంఘాలు) ప్రభుత్వంలో భాగస్వాములు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన వాళ్లు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు ఈ రోజు సమరం అని ప్రకటిస్తున్నారు. ఎవరి మీద సమరం చేస్తారు? ఎవరిని మీద యుద్ధం ప్రకటిస్తున్నారు? ప్రజల మీద యుద్ధం చేసిన వారు ఎవరూ బాగుపడినట్లు చరిత్రలో లేదు. రాజకీయ నాయకులు, పార్టీల చేతుల్లో పావులుగా మారొద్దని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం అస్థిరం చేయాలని కొన్ని పార్టీలకు ఉంటుంది"రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని విపక్ష పార్టీలు కుట్ర చేస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని విజ్ఞప్తి చేశారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందని ఆయన అన్నారు. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదని రేవంత్ రెడ్డి అన్నారు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందన్న రేవంత్ రెడ్డి దీనికి స్వీయ నియంత్రణే పరిష్కారమన్నారు. 'ప్రభుత్వమనేది మన కుటుంబం. కుటుంబం పరువును బజారున మాత్రం పడేయొద్దు. ఇప్పుడు(ఇలాంటి సమయంలో) కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణ రాష్ట్రాన్ని మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి తెలంగాణను రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం' అని అన్నారు. సరిహద్దుల్లో సైనికుల్లా పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి, అందుకే తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందని వివరించారు. విధి నిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ అధికారుల కుటుంబాలకు రూ.2 కోట్లు, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నామని వివరించారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని రేవంత్ రెడ్డి చెప్పారు

# సీఎంకి అందాల పోటీల మీదున్న శ్రద్ధ అన్నదాతల అవస్థల మీద లేదు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థల మీద లేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సరైన కరెంటు ఇవ్వక నీళ్లు ఇవ్వక పంటలు ఎండ కొట్టిందని..రైతులను అన్ని రకాలుగా తిప్పలు పెడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం రుణమాఫీ కాని వారి వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు.

మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థ మీద రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా మామిడి రైతులు నష్టపోయారని తెలిపారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. CCI అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంటాలు పెట్టి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని వేడుకుంటున్నా కనికరం లేదని అన్నారు. సాగు నీళ్లు రాక వరి పొలాలు ఎండిపోయి ఉన్న కాస్త నీళ్లతో పంటను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డా.. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కూడా కన్నీటి బాధలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోనస్ ఇస్తామని ప్రకటించారు తప్ప ఆచరణ లేదని అన్నారు. బోనస్ పెద్ద బోగస్ అయ్యిందని విమర్శించారు. ఈ సీజన్ ఇప్పటి వరకు 25లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 10.32 లక్షల టన్నుల సన్నాలు, 14.11 లక్షల టన్నుల దొడ్డు వడ్లు ఉన్నాయని తెలిపారు. దీని విలువ 515.82 కోట్లు కాగా, ఇప్పటి వరకు చెల్లించింది సున్నా అన్నారు. అంటే బోనస్ ను సున్నా చేశారని ఎద్దేవా చేశారు. భారం తగ్గించుకునేందుకు సన్నాలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. 30లక్షల టన్నుల సన్న ధాన్యం వస్తుందని అంచనా వేశారని అన్నారు.

కొర్రీలు పెడుతూ బోనస్ భారం తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. సర్కారు, మిల్లర్లు కలిసి డబుల్ గేమ్ ఆడుతున్నారని పేర్కొన్నారు. రైతులను నిండా ముంచుతున్నారని అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి గొప్పగా చెప్పారని.. 48 గంటల్లో ధాన్యం కొనుగోలు డబ్బులు వేస్తున్నామని అన్నారని.. ఏ ఊర్లో కూడా పది రోజులు లోపు అమ్మిన పంటకు సంబంధించిన డబ్బులు రావడం లేదని చెప్పారు. ఫిబ్రవరిలో కట్టాల్సిన రైతు భీమా ఇప్పటివరకు కట్టకపోవడం వల్ల ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలో చనిపోయిన రైతులకు రైతు బీమా రాలేదని తెలిపారు. వెంటనే రైతు బీమా డబ్బులు ప్రభుత్వం చెల్లించాలని, చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా డబ్బులను అందించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో వెంటనే పంట నష్టం అంచనా వేయాలని సూచించారు. నష్ట పోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలని.. తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని.. ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. కొన్న పంట డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని.. పెండింగ్ లో ఉన్న 500 కోట్లకు పైగా పంట బోనస్ ను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీ బిడ్డలు తీవ్ర ఇబ్బందులు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

విప్లవోద్యమంతో తనకు బంధాలు తెగిపోయినా, ఆదివాసీయుల పేగు బంధం తెగిపోలేదని, ఆదివాసీ ప్రాంతాల్లో స్వేచ్ఛ, శాంతియుత వాతవరణం నెలకొల్పాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ధర్మారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీ బిడ్డలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకుండా ఆదివాసి ప్రాంతాల్లో స్వేచ్ఛ, శాంతి వాతావరణం నెలకొల్పడం ఈ రాష్ట్రంతో పాటు దేశానికి అవసరమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ల లాంటివని, సంక్షేమాన్ని మరువకుండా అభివృద్ధిని విస్మరించకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని నడిపిస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతోనే దేశంలో కులగణన చేపట్టారని, అందుకు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణతోపాటు పేదలకు లబ్ధి జరిగే సంక్షేమ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి చేపడుతున్నారన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నిరుద్యోగులను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను ఆదుకుందన్నారు. ధర్మారం తెనుగువాడ నుంచి ఎండపల్లి ఎక్స్ రోడ్డు వరకు సీఆర్ఆర్ గ్రాంటు నుండి 3 కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణానికి, ఖిలావనపర్తిలోని పోచమ్మ ఒర్రె వద్ద సీఆర్ఆర్ గ్రాంటు నుంచి కోటి 25 లక్షల వ్యయంతో పనులకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వానికి ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికి ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఉచిత బస్సు వంటి పథకాలు పేద ప్రజల కోసం చేపడుతున్నామన్నారు. అంగన్‌వాడి టీచర్ల సమస్యలపై అవగాహన ఉందని, ఎన్నడూ లేని విధంగా అంగన్‌వాడి బడులకు సెలవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు విజయరమణారావు, రాజ్‌ఠాకూర్‌సింగ్, కలెక్టర్ కోయా శ్రీహర్ష, తహసీల్దార్ వకీల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏఈ రాజశేఖర్, అనుదీప్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# రానున్న ఐదురోజులు తేలికపాటి వర్షాలు

తరువాయి భాగం

హన్మకొండ, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది.

ఉరుములు, మెరుపులు, గంటకు 4050 కిలోమీటర్ల వేగంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచే అవకాశం ఉందని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని.. భూపాలపల్లి, ములుగు, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో పిడుగుల వాన కురిసే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట ఉరుములు, పిడుగులు, ఈదుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, గురు, శుక్ర వారాల్లోనూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి తదితర జిల్లాల్లో వానలు కురుస్తాయని వివరించింది.

## అసమర్ధ పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నం

**తరువాయి భాగం:** ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు అందవలసిన పెన్షన్లు అందడం లేదని అన్నారు. రాష్ట్రంలో అసమర్ధ పాలన సాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కుదించేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయి, రైతులు తీవ్ర నష్టంతో కన్నీళ్లు పెడుతున్నారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- **కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్..**

**విశాలభారతి, ఎల్కతుర్తి :**

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. లబ్ధిదారులైన తంగెళ్ల ప్రవీణ్ కుమార్ తండ్రి సాంబయ్య కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 31, 500 అలాగే ఇరిగేసి వెంకట్రావు తండ్రి రాజేశ్వర రావు కుటుంబానికి 19,500 రూపాయల చెక్కులను వారి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్, మాజీ ఉపసర్పంచులు తంగెళ్ల ప్రవీణ్ కుమార్, ముచ్చ బుచ్చిరెడ్డి, ఆరేపల్లి ప్రభాకర్, కుక్కల ఎర్రయ్య, పల్లె రాజయ్య, బిల్లా ప్రభాకర్, సర్పద్దిన్ తంగెళ్ల రంజిత్, తోపాటు లబ్ధిదారులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# 'గద్దర్ గళం'పోస్టర్ ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

- **ముఖ్యమంత్రిని కలిసిన 'గద్దర్ గళం' బృందం**
- **త్వరలో కరీంనగర్ పట్టణంలో గద్దర్ కాంస్య విగ్రహం ఏర్పాటు**

**పటాన్ చెరు,విశాలభారతి**

'గద్దర్ గళం' పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ కాంస్య విగ్రహాన్ని త్వరలో కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించడానికి 'గద్దర్ గళం' బృందం సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి, సభకు రావడానికి అంగీకరించినట్టు గద్దర్ గళం బృందం తెలిపింది. గద్దర్ సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి కొనియాడారు. గద్దర్ స్ఫూర్తిని సజీవమయం చేస్తున్నందుకు గద్దర్ గళం బృందాన్ని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ పోషించిన పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. రేపటి తరాలకు గద్దర్ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా గద్దర్ గళం ఫౌండర్ ప్రెసిడెంట్ కొల్లూరి సత్తయ్య సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. గద్దర్ గళం అధ్వర్యంలో ఇప్పటికే తెల్లాపూర్ తోపాటు అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్ లో పదిహేను అడుగుల గద్దర్ విగ్రహాలను ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో గద్దర్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు గద్దర్ గళం అలుపెరుగని కృషి చేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, కరీంనగర్ గద్దర్ విగ్రహ స్థాపన కమిటీ చైర్మన్ గజ్జెల స్వామి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# టీ షాప్ వద్ద కార్యకర్తలతో చాయ్ పే చర్చ

- **పౌరులతో మమేకమై టీ తాగిన ఎమ్మెల్యే**
- **ప్రజల జీవనశైలిని అర్థం చేసుకోవడమే నిజమైన ప్రజాప్రతినిధి బాధ్యత.**
- **సామాన్యుల సమస్యలు తెలుసుకోవాలంటే వారి మధ్య ఉండాలి.**
- **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి:**

పాలకుర్తి మండల కేంద్రంలోని తన పర్యటన ముగించుకున్న అనంతరం, క్యాంపు కార్యాలయానికి వెళ్లే దారిలో హైదరాబాద్ అమృతిలోయ టీ షాప్ వద్ద పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పౌరులతో మమేకమై టీ తాగిన దృశ్యం ఆకర్షణీయంగా మారింది. ఎమ్మెల్యే స్థానిక మండల నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి బెల్లం టీ ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజల మధ్య జీవించి వారి జీవనశైలిని అర్థం చేసుకోవడమే నిజమైన ప్రజాప్రతినిధిగా మన బాధ్యత. సామాన్యుల సమస్యలు తెలుసుకోవాలంటే వారి మధ్య ఉండాలి. బెల్లం టీ తాగడం కేవలం అలవాటు కాదే, అది ఒక అనుభవం. ఇలాంటి చిరు విశ్రాంతి ద్వారా కార్యకర్తలతో నేరుగా చర్చలు జరగడంతో, వారి అభిప్రాయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుంది అని చెప్పారు. మండల నాయకులతో ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజల నుండి వస్తున్న అభ్యర్థనలు, తదితర అంశాలపై సానుకూల చర్చలు చేశారు. చర్చల అనంతరం వారు కార్యకర్తలను అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ హఠాత్ పర్యటన స్థానిక ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది. చాలామంది టీ షాప్ వద్దకు వచ్చి ఎమ్మెల్యే గారితో సెల్ఫీలు తీసుకున్నారు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భం నాయకత్వాన్ని ప్రజలకు దగ్గర చేసే ప్రయత్నానికి అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది..

# భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి


- **దరఖాస్తుపై కోడ్, ధరణి పెండింగ్ అప్లికేషన్ కూడా తప్పనిసారి రాయాలి.**
- **మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం.**

**మేడ్చల్ కలెక్టరేట్,విశాలభారతి:**



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు.భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం కీసర మండలం ధర్మారం గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి,రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.రైతులు అందించిన దరఖాస్తులను,సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి,అధికారులకు పలు సూచనలు చేశారు.అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా రైతులకు సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.అలాగే దరఖాస్తు చేసుకునే రైతుల అప్లికేషన్ లో కోడ్ తప్పనిసరి రాసేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది అని అధికారులకు సూచించారు.ధరణిలో పెండింగ్ ఉందా లేదా అని ముందుగా అడిగి తెలుసుకుని,ధరణిలో పెండింగ్ ఉంటే ధరణి అప్లికేషన్ నెంబర్ ను ఆ ధరఖాస్తు పై వేసి ఆన్ లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు.మిగతా గ్రామాలకు వెళ్ళేటప్పుడు అయిన గ్రామాల వారిగా ధరణి పెండింగ్ అప్లికేషన్స్ ఎన్ని ఉన్నాయి అని చూసుకోవాలి అని అన్నారు.ఇలాగే కోడ్ వేయకుండా ధరణి పెండింగ్ అప్లికేషన్ నెంబర్ వేయకుంటే తగిన చర్యలు తప్పవు అని సిబ్బందిని హెచ్చరించారు. దరఖాస్తులను సమస్యల వారిగా విడివిడిగా బంచులుగా చేసుకొవాలన్నారు.దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ,సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. మన జిల్లాలో కీసర మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కూడా పరిశీలించి కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో కీసర మండలం ధర్మారం లో 47, నర్సంపల్లిలో 33 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ సదస్సులలో లా ఆఫీసర్ చంద్రావతి, కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి,ఎంఆర్ఓ అశోక్,రెవెన్యూ సిబ్బంది,రైతులు, ప్రజలు పాల్గొన్నారు.





# కోరికలు తీర్చే కొంగు బంగారం ముత్యాలమ్మ

**విశాలభారతి,నూతనకల్ :**

కోరిన కోరికలను తీర్చే శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు. అవును మీరు విన్నది నిజమే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఉంది. ఈ ఆలయానికి పురాతన చరిత్ర ఉందని స్థానికులు చెపుతున్నారు. ఈ ఆలయం చుట్టూ అమ్మవారిని మనసులో తలుచుకొని 11 ప్రదక్షిణాలు చేసి అమ్మవారిని దర్శించుకొని మనసులోని కోరికలు అమ్మవారికి చెప్పుకుంటే నెరవేరుతాయని నమ్మకం. ఈ మాట ఆ నోట ఈ నోట వ్యాపించడంతో నేడు ఈ ఆలయానికి తండోపతండాలుగా భక్తులు వస్తున్నారని గ్రామవాసులు తెలిపారు. అయితే మొదట్లో ఇక్కడ ఆలయం ఉండేది కాదు ..వర్షాలు పడినప్పుడల్లా అమ్మవారి విగ్రహం దగ్గర నీరు చేరేదని.. దీంతో గ్రామస్తులు ఆలయ పునర్నిర్మాణానికి పూనుకున్నారు. అనంతరం ఆలయ నిర్మాణం కోసం భక్తుల నుంచి విరాళాలు సేకరించడం ప్రారంభించామని.. అయితే అనుకోకుండా ఎంతో మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సేవ చేయడంతో ఆలయ నిర్మానం పూర్తయిందని తెలిపారు. నూతన ఆలయ పునఃప్రారంభమైన అనంతరం అమ్మవారిని మొక్కుకొని ఫలితాలు పొందిన భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు సమీపంలోని పలు గ్రామాల ప్రజలు సైతం అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. కోరికలు నెరవేరిన భక్తులు సంతోషంగా స్వామివారిని మనసారా దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# పాకిస్తాన్‌కు నిధుల కేటాయింపును తగ్గించాలి

- **ఆసియా అభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు మసాతో కందాతో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశం**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్‌పై భారత్ అన్ని రకాల చర్యలను చేపడుతోంది. దాని ఆర్థిక మూలాలను దెబ్బతీసే ప్రయత్నాలను భారత సర్కారు వేగవంతంగా చేసింది. ఈక్రమంలోనే ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) అధ్యక్షుడు మసాతో కందాతో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశమయ్యారు. ఉగ్రవాద కార్యకలాపాలకు వేదికగా మారిన పాకిస్తాన్‌కు నిధుల కేటాయింపును తగ్గించాలని ఆమె కోరారు. పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి ఉగ్రవాద సంస్థలకు నిధులు మళ్లుతున్నాయని నిర్మల పేర్కొన్నారు. ఫలితంగా ఉగ్రవాదం వ్యాప్తి జరుగుతోందన్నారు. ఇటలీ ఆర్థిక మంత్రి గియాన్‌కార్లో జియోర్ గెట్టితో జరిగిన భేటీలోనూ ఇదే అంశాన్ని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారని అధికార వర్గాలు తెలిపాయి. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (FATF) గ్రే లిస్టులో మళ్లీ పాక్‌ను చేర్చాలని ఆమె కోరారని పేర్కొన్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ ప్రస్తుతం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB), అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి రోజులు వెళ్లదీస్తోంది. వివిధ రంగాల అభ్యున్నతి కోసమని చెబుతూ ఈ సంస్థల నుంచి పాకిస్తాన్ అప్పులు తీసుకుంటోంది. 2024 జులైలో మూడేళ్ల కాల వ్యవధి కోసం రూ.59వేల కోట్ల (7 బిలియన్ డాలర్ల) రుణ ప్యాకేజీని పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ మంజూరు చేసింది. దీనిపైనా ఐఎంఎఫ్ ఎదుట ఆందోళన వ్యక్తం చేయాలని భారత సర్కారు యోచిస్తోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో మళ్లీ పాకిస్తాన్‌ను చేర్చాలని ఐరోపా దేశాలను భారత్ బలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు అనుకూలంగా నిర్ణయం వెలువడితే.. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం కలుగుతుంది. ఆ దేశం అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి.



# పార్టీ బలోపేతంకై ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

- **అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి**
- **పాలకుర్తిలో కాంగ్రెస్ విస్తృతస్థాయి సన్నాహక సమావేశం**
- **స్థానిక సంస్థల ఎన్నికలపై నేతల సమీక్ష పార్టీ బలోపేతానికి కార్యాచరణ**
- **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి:**

పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయాన్ని సాధించేందుకు మార్గదర్శకత్వం ఇవ్వడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు: డా. కడియం కావ్య, వరంగల్ ఎంపీ, శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, శ్రీ కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లాల అబ్జర్వర్లు: వరంగల్ జిల్లా: అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, జనగాం జిల్లా: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా: పొట్ల నాగేశ్వరరావు, శ్రీమతి కె. రవళి రెడ్డి పాల్గొన్నారు. సభను ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు..శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ పునర్ నిర్మాణం అంటే కేవలం పదవుల పంచకట్టే కాదు, ప్రతి గ్రామంలో నిఖార్సైన కార్యకర్తలు తయారవ్వాలి. నేడు సమయానికి తగ్గట్టు యువతను, మహిళలను ముందుకు తేవడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు..ఇతర ముఖ్యనేతలు కూడా కార్యకర్తల పాత్ర, ఓటర్లతో నేరుగా సంబంధం, సోషల్ మీడియా ఉపయోగం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు..ఈ కార్యక్రమంలో AMC చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ, డీసీసీ బేరర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మహిళా విభాగం నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్‌కు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చిందని నేతలు అభిప్రాయపడ్డారు. పార్టీ విజయానికి అవసరమైన మార్గాన్ని ఖరారు చేస్తూ, నాయకత్వం కార్యకర్తలకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది..



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
06.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## అక్రమ వలసదారులను వెనక్కి పంపించండి

**తొర్రూరు, విశాలభారతి:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణలో అక్రమంగా నివాసముంటున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా వలసదారులను గుర్తించి దేశం నుండి వెనక్కి పంపియాలని తొర్రూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమన్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్,జిల్లా కౌన్సిల్ నెంబర్ పల్లె కుమార్, జిల్లా నాయకులు అలిసరి రవిబాబు,విష్ణువర్ధన్. జిల్లా.మండల వివిధ మోర్చాల నాయకులు. విజయ్ కుమార్,మంగళపల్లి యాకయ్య,నూకల నవీన్,గంధం రాజు,జలగం రవి,గట్ల భరత్,పప్పు శెట్టి సంతోష్,నడిగడ్డ సందీప్ కుమ్మరికుంట్ల శివ, శీలం శ్రీనాథ్,కుమ్మరికుంట్ల శ్రీకాంత్ మార్క సందీప్,గోనె మహేష్ పాల్గొన్నారు.



## రైతులలకు మధ్యాహ్న భోజనం

**ఆమనగల్లు,విశాలభారతి:**

రైతుల ప్రయోజనాలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని అమనగల్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యాట గీత నర్సింహా అన్నారు. సోమవారం అమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీలో రైతులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకొచ్చే రైతులకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నందుకు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, అజీమ్,రమేష్ గౌడ్, నరేష్ నాయక్ అంజయ్య గుప్తా, శ్యామసుందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్,యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ నాయకులు గుర్రం కేశవులు జగన్ కసిరెడ్డి శ్రీనివాస రెడ్డి బిచ్చ నాయక్ ఇమ్రాన్ బాబా మల్లయ్య ఎగిరిశెట్టి సత్యం, ఖాదర్ బాలరాజ్, నారాయణ నరేష్, నాసర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆకలి కేకల ఆర్తనాధానికి పరిష్కారం...
## అణచివేతను ఎదుర్కొనేదే మార్క్సిజం!

- మావోయిస్టులది సామాజిక ఎజెండా
- ఉగ్రవాద అంతమే ప్రపంచ శాంతి
- ఇప్పటికైనా పాకిస్తాన్ రియలైజ్ కావాలి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి
- రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు

**విశాల భారతి, చిగురుమామిడి:**

ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న దారిద్ర్యం, భూకాబ్జా, కార్మికుల హక్కుల కోసం, ఆకలి మంటల కేకలు, ఆర్తనాదాలకు పరిష్కారం చూపేదే మార్క్సిజం అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో సిపిఐ 8 వ, మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్క్సిజం అంతు చూస్తా అని మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. అణిచివేతకు గురైన జనానికి అండగా మార్క్సిజం ఉంటుందని అన్నారు.

**టెర్రరిజాన్ని తుడిచిపెట్టాలి**

ప్రపంచశాంతి నెలకొనాలంటే ఉగ్రవాదాన్ని అణిచివేయాలని అన్నారు. దేశ సమగ్రత కోసం సరిహద్దులను కాపాడుకోవాలని, ఉగ్రవాద పోరుకు సిపిఐ సంఘీభావంగా ఉంటుందని అన్నారు.

**మావోయిస్టులది సామాజిక ఎజెండా**

పహల్గాములో కేంద్ర బలగాల మోకరింపు, మావోయిస్టుల ఏరివేత సరికాదని అన్నారు. సంపద కొద్ది మంది చేతుల్లో ఉంది, అది అందరికీ సమానంగా అందాలి, చెందాలి అనే ఆరాటం పోరాటమే మావోయిస్టులది అని అన్నారు. చర్చల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

**కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ది ఉగ్రవాదుల భాష**

మావోయిస్టులతో చర్చలు లేవనడం బండి ఆలోచనలు ఆకాశంలో ఉన్నాయని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఆయనది ఉగ్రవాదుల భాషఅని అన్నారు. రాజ్యాంగంలో కాల్చేస్తాం, ఏరేస్తాం అనడం అప్రజాస్వామికం అని అన్నారు.

**దేశవ్యాప్తంగా జనగణన కుల గణన హర్షించదగ్గ విషయం**

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన జన గణన కుల గణన హర్షించదగ్గ విషయమని, దేశ వ్యాప్తంగా లెక్కలు తేల్చాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కొంగల రామచంద్రారెడ్డి, మంచాల రమ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, సుంచు కుమారస్వామి, ఊటుకూరు రాములు, కర్రే లక్ష్మణ్, ఆదరి రమేష్, జుర్రు సంపత్,సంజీవరెడ్డి, గొర్రె బాబు,మార్పు కృష్ణారెడ్డి, టేకుమట్ల కుమారస్వామి, మమత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## జన కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

**నారాయణపేట, విశాలభారతి:**

దేశ వ్యాప్తంగా జన కుల గణన చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కుల గణన చేపట్టలేక పోయిందని అన్నారు.కానీ తెలంగాణలో చేపట్టిన తప్పుల తడక కుల గణన దేశానికే రోల్ మోడల్ అని చంకలు గుద్దుకుంటున్నారని అది రాంగ్ మోడల్ అని విమర్శించారు.దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం 140 కోట్ల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు.కులగణన చేపట్టడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వపథకాలు, రిజర్వేషన్లు లభించి కులాల వారీగా న్యాయం జరుగుతుందని అన్నారు.

# ప్రజావాణి లో 97 దరఖాస్తులు

- వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి.
- జిల్లా వెబ్ పోర్టల్ లో శాఖల వారీగా వార్షిక కార్యాచరణ ప్రణాళికలు అప్డేట్ చేయాలి.
- ప్రభుత్వ కార్యాలయాల స్థలాలను రికార్డులలో నమోదు చేపించాలి.
- ప్రజావాణి దరఖాస్తులు త్వరగతిన పరిష్కరించాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట,విశాలభారతి:**

వేసవిలో త్రాగు నీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరెట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వెబ్ పోర్టల్ నందు శాఖల వారీగా డిపార్ట్మెంట్ ప్రొఫైల్, జిల్లా స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు సిబ్బంది వివరాలు, జాబ్ చార్ట్,వార్షిక నివేదిక,శాఖ ల వారీగా అమలు చేసిన పథకాల లబ్ధిదారులు వివరాలు అప్డేట్ చేయాలని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓ లతో, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో, పంచాయతీ కార్యదర్శులతో ప్రతి వారం సమీక్ష నిర్వహించి వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయాలనీ, ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఉందని ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందించి ఆ సమస్య ను పరిష్కరించాలని తెలిపారు.రెవిన్యూ సదస్సులు జరుగుతున్నందున ఆ గ్రామాలలో పంచాయతీ, పాఠశాలలు, వెల్ఫేర్ హాస్టల్స్,హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాల్ లకి సంబంధించిన భూముల వివరాలను రికార్డులలో తప్పని సరిగ్గా నమోదు చేయాలని అన్ని శాఖల అధికారులకి సూచించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపుడుకోవాలని తెలిపారు.తదుపరి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి లకి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను శాఖ ల వారీగా వివరించారు. ఈ సమావేశం లో డి ఆర్ డి ఎ పిడి వి.వి అప్పారావు, డి పి ఓ యాదగిరి, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సీపీ ఓ కిషన్, డి ఈ ఓ అశోక్, డి యమ్ హెచ్ ఓ కోటాచలం, డి ఎ ఓ శ్రీధర్ రెడ్డి,వెల్ఫేర్ అధికారులు శంకర్, దయానంద రాణి, జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్,పరిపాలన ధికారి సుదర్శన్ రెడ్డి, సూపరెండెంట్లు సాయిగౌడ్,శ్రీనివాస రాజ్, శ్రీనివాస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు

**మునుగోడు,విశాలభారతి:**

మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మాజీ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు మిర్యాల వెంకన్న పందుల నరసింహ మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ సింగిల్ విండ్ డైరెక్టర్ జిట్టగోని యాదయ్య మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్ మాజీ వార్డ్ నెంబర్ పందుల నరసింహ కాంగ్రెస్ నాయకులు దుబ్బ రవి జిట్టగోని సైదులు దుబ్బ ప్రభాకర్ ఈద పవన్ తదితరులు పాల్గొన్నారు




## హిందువులపై దాడులు చేస్తున్న ఉగ్రవాదులను వెంటనే అరెస్టు చేయాలి

- ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్..

**విశాలభారతి, ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం రోజున ఎమ్మార్వో కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది. శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ వాళ్లు మన దేశం నుండి వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించడం జరిగింది. ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని అదేవిధంగా మండలంలో అక్రమంగా ప్రవేశించిన రోహింగ్యాలను గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్న బిజెపి మండల నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముష్కే వెంకటేష్ యాదవ్, జనగాని కృష్ణయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, చిదురాల వెంకటేష్, బిట్ల లింగయ్య, సింగర బోయిన రాజు, కోడం రమేష్, అల్లి కుమార్, వంగ రవి, ఉడుత సత్యనారాయణ, గనబోయిన నాగరాజు ముప్పు రమేష్, దాసరి తేజ, ఎం తిరుపతి, పాల్గొన్నారు.



## రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు

- చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
- నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి.

**ఆమనగల్లు,విశాలభారతి:**

రైతులెవరు అధైర్యపడవద్దని చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలోని ముద్విన్, కడ్తాల గ్రామాల్లో వరి కొనుగోలు కౌంటర్లను ఎంపీ మల్లు రవి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ పాలకవర్గంతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కౌంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతులకు ప్రతిరోజు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ధాన్యం తూకం వేసిన అనంతరం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు మాటలను రైతులు నమ్మవద్దని మల్లు రవి సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2320,గా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుందని ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగల్ విండోల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకటయ్య, చేగురు వెంకటయ్య, శ్రీ పాల్, సేవ్య నాయక్, ధో ల్యా నాయక్, వెంకటరెడ్డి, అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు నరేష్, మాజీ మెంబర్ లాయక్ అలీ, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్చ నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు గోపాల్, రమేష్, చంద్రమౌళి, రామకృష్ణ, శంకర్, యాదయ్య, లోక్య నాయక్, శ్రీను, జంగయ్య, బిఖ్య నాయక్, చందోజి, హనుమా నాయక్, రమణ, సోషల్ మీడియా కన్వీనర్ కంబలపల్లి అంజి, సురేష్, కంబాలపల్లి శ్రీకాంత్, బి ఆర్ ఎస్ యూత్ వింగ్ పట్టణ అధ్యక్షుడు ఇర్షాద్, ఆమనగల్ సింగల్ విండో సీఈఓ దేవేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
06.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## శాంతిభద్రతల పరిరక్షణలో బాధితులకు అండగా ఉంటాం




**సూర్యాపేట,విశాలభారతి:**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదు దారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.



# ప్రజావాణి కి ఫిర్యాదుల వెల్లువ

- **సోమవారం ప్రజావాణికి 51 ఫిర్యాదులు**
- **ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి , కలెక్టరేట్ ఏఓ సునీల్**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏఓ సునీల్ ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కారించాలని జిల్లా పరిషత్ సిఈఓ అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 51 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# అరుణోదయ రామారావు అమరత్వం స్ఫూర్తిదాయకమైనది

- **ఎం.డేవిడ్ కుమార్ సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి.**

**సూర్యాపేట, విశాలభారతి:**

అరుణోదయ ఆణిముత్యం, ప్రజల సాహిత్యం, ప్రజల పాట కోసం, సమ సమాజం కోసం ప్రాణాలర్పించిన కామ్రేడ్ అరుణోదయ రామారావు ప్రాణ త్యాగం గొప్పదని సిపిఐ (ఎం .ఎల్ )జిల్లా కార్యదర్శి ఎం .డేవిడ్ కుమార్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద అరుణోదయ రామారావు 6వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎం .డేవిడ్ కుమార్ మాట్లాడుతూ నక్సల్బ, శ్రీకాకుళ పోరాటాలు, ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ తదనంతర కాలంలో రామారావు అన్న సాహిత్యం పై చేసిన కృషి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎమర్జెన్సీలో అమరత్వం చెందిన జంపాల, రామ నరసయ్య ల పై పాడిన పాటలు ఉయ్యాలో జంపాల, అన్నా అమరుడు రా మన రామ నరసయ్య, వీర గాధల పాడరా లాంటి అనేక పాటలతో పాటు బుర్రకథలు, వీధి భాగోతం విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప ప్రజా కళాకారుడని కొనియాడారు. పీడిత ప్రజల కోసం తన గొంతును తన చివరి శ్వాస వదిలే వరకు ఎక్కడ తను తొనికిసలాడకుంట ప్రజల పక్షాన నిలబడ్డాడని, ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజల్ని ఉద్యమాలలోకి తీసుకురావాల్సిన బాధ్యత నేటి తరం పై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, టి పి టి ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు రాచూరి ప్రతాప్, ఎస్ కే. సుభాన్ రవికుమార్, యాకయ్య, ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె వెంకన్న, పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి,జిల్లా నాయకులు దండి ప్రవీణ్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు కొండంత అండ

- **రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.**

**సూర్యాపేట,విశాలభారతి:**

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు కొండంత అండ అని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ది దారులకు 4 లక్షల 47 వేల 500 రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా పేదల ఆరోగ్యానికి అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే 1,000 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ఇచ్చిందని,కానీ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స కోసం తమను సంప్రదిస్తే ఈ పథకం ద్వారా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా నిధుల విడుదలకు సహకరించిన జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపి రఘువీర రెడ్డి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న , తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, నాయకులు యాటా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

- **హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**
- **పాల్గొన్న రాష్ట్ర మంత్రులు దామోదర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండ సురేఖ**

**పటాన్ చెరు,విశాలభారతి**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పట్టణ పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలో నిర్మించిన బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం ప్రారంభించారు. బీహెచ్ఈఎల్ సర్కిల్ వద్ద జరిగే అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు బీహెచ్ఈఎల్ కు చేరుకున్న కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ రామకృష్ణారావుకు లకు రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా బీహెచ్ఈఎల్, లింగంపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్, చేవెళ్ల ఎంపీలు సురేష్ షెట్కర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పటాన్ చెరు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ సి .అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రం నిర్ణయం రాహుల్ గాంధీ విజయం

- **పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్**

**సూర్యాపేట,విశాలభారతి:**



దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కులగనణ చేపడతామని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించడం రాహుల్ గాంధీ విజయమేనని పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. దేశంలో చేపట్టే కులగణన లో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కులగనణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచరణనే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ కులగణన చేపడతామని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన జోడోయాత్ర ద్వారా యావత్ జాతికి దాని ప్రాముఖ్యతను తెలియపరచాడన్నారు. తమ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగనణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాహుల్ గాంధీ ఎత్తుకున్న కులగణన అంశం ప్రజల్లోకి వెళ్ళటంతో కేంద్రం దిగి వచ్చి ప్రకటన చేసిందని అన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో కులగణన వ్యతిరేకంగా మాట్లాడిన ప్రధాని దేశ వ్యాప్తంగా కులగణను చేస్తామని ప్రకటించడం రాహుల్ గాంధీ విజయమేనని పునరుద్ఘాటించారు. దేశ వ్యాప్తంగా చేపట్టే కులగనణ ద్వారా రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, పరంగా అవకాశాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# నకిరేకల్ మండల అధ్యక్షుడిగా నిమ్మల శంకర్ గౌడ్

**నకిరేకల్, విశాలభారతి:**

మండలంలో తెలంగాణ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అటువంటి సమావేశంలో నకిరేకల్ మండల నూతన ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నిమ్మల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నోముల సైదులు యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధగోని సైదులు గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు ఉపేందర్, రాకేష్, నరసింహారావు, నరేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.



# పదిలో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులకు సత్కారం

**తొర్రూరు, విశాలభారతి:**

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన స్థానిక సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది. సోమవారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో పది లో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ హర్ష, అక్షిత్, గంగోత్రి లను పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ లు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.సిద్ధార్థ హై స్కూల్ 100 శాతం ఫలితాలతో తిరుగులేని పాఠశాలగా నిలిచింది. మొత్తం17మంది విద్యార్థులు పరీక్ష రాయగా దానిలో 10 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించగా, 7 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు.మండలంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా చైర్మన్ సోమేశ్వర రావు, కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ..గత కొంతకాలంగా సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, వారు మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఉందన్నారు. పాఠశాలలో విలువలతో కూడిన విద్య అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను వృద్ధిలోకి తీసుకురావడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు.



# బీహార్ కూలీలు రైతులు నమ్మకంగా ఉండి పని చేయాలి

- **సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**
- **సన్మానించిన బీహార్ హమాలీలు**

**సూర్యాపేట,విశాలభారతి:**

బీహార్ హమాలీలు కలిసికట్టుగా ఉండి రైతులు, వ్యాపారస్తులకు ఏలాంటి ఇబ్బందులు కలిగించకుండా పనిచేయాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని బీహార్ హమాలీలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి 300 మంది హమాలీలు రమేష్ ఆధ్వర్యంలో వచ్చి ఐకెపి, రైస్ మిల్లులు, వ్యవసాయ మార్కెట్ పనిచేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ ఉన్న హమాలీలు కూడ పోటీ తత్వంలో ముందుండి పనిచేయాలని అన్నారు. రైతులు పండించే పంటను ఎగుమతి దిగుమతి చేస్తూ అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. కమిషన్ దారులకు నమ్మకంగా పనిచేయాలని తెలిపారు. రైతులతో హమాలీలు కలిసిమెలిసి ఉండాలని,హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే తెలియపరచాలని అన్నారు. అంతకు ముందు మార్కెట్ లో బీహార్ హమాలీలు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మాదుగుల రుక్మాధర్ , మార్కెట్ హమాలీ సంఘం మేస్త్రీ రమేష్ శర్మ, రూదల్, మనోజ్, మక్కాం, అజయ్ ముఖి, అనిల్, పవన్, హాసిక్, ప్రకాష్ జాదవ్,పిసిల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
06.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


### జన కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

**నారాయణపేట, విశాలభారతి:**

దేశ వ్యాప్తంగా జన కుల గణన చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కుల గణన చేపట్టలేక పోయిందని అన్నారు.కానీ తెలంగాణలో చేపట్టిన తప్పుల తడక కుల గణన దేశానికే రోల్ మోడల్ అని చంకలు గుద్దుకుంటున్నారని అది రాంగ్ మోడల్ అని విమర్శించారు.దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం 140 కోట్ల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు.కులగణన చేపట్టడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వపథకాలు, రిజర్వేషన్లు లభించి కులాల వారీగా న్యాయం జరుగుతుందని అన్నారు.



# ప్రజలకు సేవ చేసేది కాంగ్రెస్ పార్టీ

- **అదం సంతోష్ కుమార్.**

**సికింద్రాబాద్, విశాలభారతి :**

రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి పార్టీని గెలిపించాలని కంటేస్టేడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశం సీతాఫలమండి బీ ఎన్ఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పార్టీ అసెంబ్లీ పర్యవేక్షుడు మాజీ ఎమ్మెల్యే లక్ష్మరెడ్డి, శంషాబాద్ మాజీ సర్పంచ్ సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడుగా పని చేయాలని సూచించారు. లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందని పథకాలే ప్రచారస్త్రాలుగా వినియోగించుకొని రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా చూడాలని కోరారు .ఈ కార్యక్రమంలో అమర్నాథ్ గౌడ్, సందీప్ రాజ్, షకీల్, జలందర్ రెడ్డి, కిషోర్ యాదవ్, డివిజన్ అద్యక్షులు అనిల్ కుమార్, అభిషేక్, రవి, బ్రహ్మజీ, గంట రాజు, ప్రభాకర్, సతీష్, జగ్గూ, సురేష్ లాల్, మహేందర్, శంకర్, వహీద్, తదితరులు పాల్గొన్నారు.





# బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్

- **విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం**

**పటాన్ చెరు,విశాలభారతి:**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్, లాలాబావి, పెద్ద చెరువు మీదుగా బంధం కొమ్ము వరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 23 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. బంధం కొమ్ము పరిధిలో విద్యుత్ స్థంబాల తరలింపు, నూతన లైన్ల ఏర్పాటు కోసం గతంలో 4 కోట్ల 70 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వాణి నగర్ నుండి పెద్ద చెరువు వరకు రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అతి త్వరలో మిగిలిన పనులను సైతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, తహసీల్దార్ వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర్ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

**సాకి చెరువు పనుల పరిశీలన..**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో 60 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న చెట్ల పొదల తొలగింపు పనులను సోమవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..7 కోట్ల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటాన్ చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ ఎఫ్ఆర్ ఓ ప్రణీత్ కౌర్, డిఆర్ఓ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి రెవెన్యూ సదస్సులను
# పారదర్శకంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్**

**గరిడేపల్లి, విశాలభారతి:**

భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారులకు సూచించారు. భూభారతి చట్టం అమలు కోసం సూర్యాపేట జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం, తాళ్ల మల్కాపురం రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలంను ఎంచుకోవడం జరిగిందని, గరిడేపల్లి లో ఏప్రిల్ 17 న భూభారతి చట్టం అమలు, భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించామని,భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు పెట్టుకోవాలని, ఆర్డిఓ ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించడము జరుగుతుందన్నారు. ధరణి చట్టం ఉన్నప్పుడు ఏదైనా సమస్య పరిష్కారం కావాలంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ భూభారతి చట్టంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో అంతకుమించి కలెక్టర్ ద్వారా సమస్యకు పరిష్కారం జరుగుతుందన్నారు. కొన్ని సమస్యలైతే తహసిల్దార్ ఆధ్వర్యంలో కూడా జరుగుతాయని తెలిపారు. సాదా బైనామాలు ఆర్డీవో ఆధ్వర్యంలో పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులు అడిగిన పలు సందేశాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ఎన్ రాజేందర్ రెడ్డి తహసిల్దార్ బండ కవితా రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, తబ్రేజ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, రాంబాబు అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

**నర్సింహులు పేట, విశాలభారతి:**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జనకుల రమేష్ ఆధ్వర్యంలో జనం మెచ్చిన నాయకుడు జననేత ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామ్ చంద్రునాయక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు వెంకన్న గౌడ్, మెహబూబ్ ఖాన్, దసరా నాయక్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, మాజీ ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధర్మం పేరుతో చేసే మోసాలకు
# బలి కావొద్దు-జగ్మోహన్ సింగ్

**మక్తల్, విశాలభారతి:**

సోమవారం రోజు నారాయణపేట జిల్లాలో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో భగత్ సింగ్ కాంస్య విగ్రహాన్ని ఆయన మేనల్లుడు అయిన జగ్మోహన్ సింగ్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జగ్మోహన్ సింగ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ధర్మం పేరు తో మోసం చేస్తున్నారు కావున ప్రజలు వాటికి బలి కావద్దు అని సందేశమిచ్చారు. భగత్ సింగ్ బాట లో అందరూ దేశం కోసం బతకాలి అని తెలిపారు. ఇల్లందు మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలి. ఇది మానవ హక్కుల ఉల్లంఘన గానే భావించాలి అని అన్నారు. కార్యక్రమంలో బి.రాము,రాంచందర్, కాళేశ్వర్,కె.కాశీనాథ్,సూర్యం,ప్రదీప్,జయ, కొండా నర్సింహులు,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్పేట్ సబ్ రిజిస్టర్పై దాడి

- **హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**
- **ఒక వ్యక్తి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారంటూ కులం పేరుతో దూషిస్తూ దాడికి దిగిన బాధితుడు**



**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు విధులు నిర్వర్తిస్తున్న సబ్ రిజిస్టర్ అధికారి వద్దకు వచ్చిన పిల్లి శ్రీనివాస్ యాదవ్ డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రద్దు చేయాలని విషయం అడిగిన తను కులం పేరుతో దూషిస్తూ సబ్ రిజిస్టర్ పై దాడికి దిగాడు అని హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపారు, వివరాల్లోకి వెళితే పెద్ద అంబర్పేట మున్సిపల్ ప్రాంతానికి చెందిన పిల్లి శ్రీనివాస్ యాదవ్ తండ్రి ఐలయ్య సోమవారం మధ్యాహ్నం సుమారు 12 :30 గంటల సమయంలో పెద్ద అంబర్పేట్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన శ్రీనివాస్ యాదవ్ మూడు డాక్యుమెంట్లు తీసుకొని వచ్చి సబ్ రిజిస్టర్ ను కలిశారని శ్రీనివాస్ యాదవ్ తీసుకుని వచ్చిన మూడు డాక్యుమెంట్లలో రెండు డాక్యుమెంట్లు ఈ సంవత్సరం జనవరి లోనే రిజిస్ట్రేషన్ అయ్యాయని వాటిని వెంటనే రద్దు చేయాలని సబ్ రిజిస్టర్ను కోరారు, సబ్ రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం తమకు రద్దు చేసే అవకాశం తమ పరిధిలో ఉండదని కోర్టును ఆశ్రయించాలని రవీందర్ నాయక్ తెలిపారు కోర్టును ఆశ్రయిస్తే కోర్టు ఆర్డర్ ప్రకారం మాత్రమే వాటిని రద్దు చేసే అవకాశం ఉంటదని అన్నారు, దీనితో ఆగ్రహానికి గురైన శ్రీనివాస్ యాదవ్ గతంలో ఎలా చేశారు రిజిస్ట్రేషన్ అని దూషిస్తూ విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్టర్ పై ఒక్కసారిగా దాడికి దిగారు రవీందర్ నాయక్ చెంపపై భాగంలో రెండు మూడు సార్లు దాడి చేశారని ఈ ఘటనను గమనించిన సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది వెంటనే స్పందించి శ్రీనివాస్ యాదవ్ అక్కడి నుండి పంపించడం జరిగిందని అన్నారు, పిల్లి శ్రీనివాస్ యాదవ్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్టర్ రవీంద్ర నాయక్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ నాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం నిర్ణయం
# ఆర్ కృష్ణయ్య పోరాట ఫలమే

**నారాయణపేట, విశాలభారతి:**

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బీసీ జాగృతి సేన నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య నిర్వహించిన బిసి నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం త్వరలో చేపట్టబోయే దేశ జనాభా గణనలో బీసీ కులాల గణన చేపడతామని ఏప్రిల్ నెల 30వ తారీకు ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్రకమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. దేశంలో తొలిసారిగా కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ రాష్ట్రమే మార్గదర్శకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం హాస్యాస్పదమని,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది సమగ్ర కుటుంబ సర్వే అని, సంపూర్ణంగా బీసీ కులాల లెక్కలు ప్రకటించలేదని అన్నారు.దేశంలో తొలిసారి సంపూర్ణ కుల గణన చేపట్టింది బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రభుత్వమని తెలిపారు,కొన్ని పార్టీలు కేంద్ర ప్రభుత్వం బిసిల కులగణన నిర్ణయం మా ఉద్యమం ద్వారా అంటూన్నారు. ఒక్క రోజయినా బీసీ ల గురించి ఏ పార్టీ నాయకుడు అయినా మాట్లాడినరా అంటూ ఆయన మండి పడ్డారు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక రాజ్యసభ సభ్యులు బీసీ దళపతి ఆర్.కృష్ణయ్య 48సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమేనని అన్నారు. పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి జనాభా దామాషా నిష్పత్తిన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు,చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ కోరారు.



# పటాన్ చెరులో ఫ్లై ఓవర్ నిర్మించండి

- **కేంద్ర మంత్రి గడ్కరీకి ఎమ్మెల్యే జీఎంఆర్ వినతి**

**పటాన్ చెరు,విశాలభారతి:**

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్ చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరుతూ కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వినతిపత్రం అందించారు. బిహెచ్ఇఎల్ వద్దా 136 కోట్లతో నూతనంగా నిర్మించిన బీహెచ్ఈఎల్ లింగంపల్లి నూతన ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర మంత్రి గడ్కరీని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి విస్తరణమూలంగా పటాన్ చెరు పట్టణంలో ఎదురయ్యే ఇబ్బందులను వినతి పత్రంలో కేంద్ర మంత్రికి తెలియజేశారు. ప్రధానంగా విస్తరణ మూలంగా పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన వ్యాపార కేంద్రాలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలు సైతం విస్తరణ మూలంగా కూల్చివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates

## బుట్టలో వేస్తున్నారా?



'లవ్ టుడే'తో టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. వైవిధ్యమైన హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. తాజాగా అమ్మడు 'సింగిల్' అనే సినిమాతో తెలుగులోనూ లాంచ్ అవుతుంది. ఇందులో శ్రీవిష్ణుకు జోడీగా నటించింది.తొలి సినిమానే ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ లో అవకాశం రావడంపై సంతోషం వ్యక్తం చేసింది. అలాగే తెలుగు కుర్రాళ్లు తనని ఎలా పిలుస్తారో కూడా గుర్తు చేసుకుంది. 'హైదరాబాద్ కి ఎప్పడొచ్చినా ఇక్కడ ఆడియన్స్ అంతా బుజ్జి, కన్నా అంటూ పిలుస్తున్నారు. బహుశా లవ్ టుడే లో నేను పోషించిన పాత్ర ప్రభావం అనుకుంటా. అలా పిలవడం నాకెంతో సంతోషాన్నిస్తుంది. తొలి సినిమాతోనే నన్ను గుర్తు పెట్టుకుని అలా పిలిచారంటే నన్నెంత అభిమానిస్తున్నారు? అన్నది అర్ధమవుతుంది. 'సింగిల్' సెట్ లో వీలైనంత వరకూ తెలుగులోనే మాట్లాడటానికి ప్రయత్నించా. భాష పూర్తిగా నేర్చుకోవాలి. తెలుగు చాలా అందమైన భాష' అంటోంది. నటిగా ఇవానా కెరీర్ మాలీవుడ్ లో మొదలైంది. 'మాస్టర్స్' సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టింది. అటుపై మాలీవుడ్ లో రెండు మూడు సినిమాలు చేసి సక్సెస్ లు అందుకుంది. అనంతరం అమ్మడు కోలీవుడ్ కి ప్రమోట్ అయింది. కోలీవుడ్ లో రెండు సినిమాల తర్వాత `లవ్ టుడే`లో నటించింది. ఈ సినిమా మంచి విజయంసాధించ డంతో తమిళ్ తో పాటు తెలుగులోనూ గుర్తింపు దక్కింది. ఆ మధ్య రిలీజ్ అయిన `డ్రాగన్` లోనూ గెస్ట్ రోల్ పోషించింది. కనిపించింది కొన్ని నిమిషాలైనా ఇవానా రాకతో థియేటర్లు ఒక్కసారిగా మోతెక్కాయి. `లవ్ టుడే` కాంబినేషన్ మళ్లీ స్క్రీన్ పై కనిపించడంతోనే ఆ రేంజ్ లో రెస్పాన్స్ వచ్చింది.

## పుష్ప 2 తర్వాత పెద్ది...

టాలీవుడ్‌లో శ్రీలీల ప్రస్తుతం మోస్ట్ యాక్టివ్ హీరోయిన్ అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం ఆమె నటిస్తున్న సినిమాలు బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాయి. మొదటి సినిమా పెళ్లి సందడి పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. అయినా కూడా లక్ కలిసి వచ్చి శ్రీలీలకు ధమాకా సినిమాతో బిగ్ హిట్ దక్కింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఏకంగా అర డజను సినిమాలు చేసే అవకాశం ను దక్కించుకున్న విషయం తెల్సిందే. గత ఏడాది మహేష్ బాబు మూవీ గుంటూరు కారం తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన ఏడాది చివర్లో పుష్ప 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది.అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప 2 సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాలో కిస్సిక్ అంటూ శ్రీలీల చేసిన ఐటెం సాంగ్ మరో స్థాయికి సినిమాను తీసుకు వెళ్లింది. అందుకే శ్రీలీల క్రేజ్ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో పెరిగింది. కిస్సిక్ కారణంగానే బాలీవుడ్‌లో సినిమాను చేసే అవకాశంను దక్కించుకుంది. తమిళనాట కూడా ఈమె ఒక సినిమాను చేస్తుంది. హీరోయిన్‌గా వరుసగా సినిమాలు చేస్తున్న శ్రీలీల త్వరలోనే తెలుగులో ఒక బిగ్ సినిమాలో ఐటెం సాంగ్ చేయబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ బిగ్ మూవీ మరేదో కాదు మెగా పవర్ స్టార్ నటిస్తున్న పెద్ది సినిమా అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో పుకార్లు గుప్పుమంటున్నాయి. రామ్ చరణ్ హీరోగా ఉప్పెన దర్శకుడు బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే ధీమాతో ప్రేక్షకులు ఉన్నారు. బుచ్చి బాబు ఈ సినిమా కోసం ఒక ప్రత్యేక పాటను ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. ఆ పాటను శ్రీలీలతో చేయిస్తే ఎలా ఉంటుంది అనే విషయాన్ని నిర్మాతలు చర్చించారని సమాచారం అందుతోంది. పుష్ప 2 సినిమాతో శ్రీలీల ఐటెం సాంగ్‌తో ఆకట్టుకుంది. కనుక రిస్క్ తీసుకోకుండా, కొత్త అమ్మాయితో కాకుండా శ్రీలీలను ఐటెం సాంగ్ కు ఎంపిక చేయడం అనేది మంచి నిర్ణయం అవుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. శ్రీలీల కూడా ఐటెం సాంగ్స్ చేసేందుకు ఓకే అంటుంది. పైగా రామ్ చరణ్ వంటి బిగ్ స్టార్‌కి జోడీగా ఐటెం సాంగ్‌లో నటించడం, పైగా ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందించిన పాటలో కనిపించాలి అనుకోవడం ఎవరికి అయినా డ్రీమ్. కనుక శ్రీలీల కచ్చితంగా అవకాశం వస్తే పెద్ది సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయం గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. త్వరలోనే మరింత క్లారిటీ రావాల్సి ఉంది. సుకుమార్ సినిమాను ఫాలో అవుతూ బుచ్చిబాబు పెద్ది సినిమాను తీస్తున్నాడు. కనుక ఐటెం సాంగ్ ఖచ్చితంగా ఉండబోతుంది. ఆ ఐటెం సాంగ్‌లో శ్రీలీల ఉంటుందా అనేది చూడాలి.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.